పత్రికా ప్రకటన కాకినాడ, ఆగస్టు19,2021.

ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు: జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ సి హరికిరణ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి భద్రతాసిబ్బంది గోదాము చుట్టూ తనిఖీ నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్.సత్తిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి సిహెచ్.రత్నబాబు, కాకినాడ ఆర్డీవో ఎజీ. చిన్నికృష్ణ, పట్టణ తాహసీల్దార్ వైహెచ్ ఎస్.సతీశ్ , పసుపులేటి వెంకటేశ్వరరావు (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు(వైసీపి), చెక్క రమేష్(భాజప), సుబ్బారపు. అప్పారావు(బీఎస్పీ), కలెక్టరేట్ ,పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు ఎం.జగన్నాథం , జే.రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ జారీ)